

# అమ్మాయిలదే హవా

## ఇంటర్ ఫస్టియర్‌లో 66.89

- సెకండియర్‌లో 71.37 శాతం ఉత్తీర్ణత
- ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- గతేడాది కంటే పాస్ పర్సంటేజ్ పెరిగింది భట్టి
- రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు వారం గడువు

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు విడుదల అయ్యాయి. ఇంటర్ ఫస్ట్ సెకండ్ ఇయర్ ఫలితాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు. విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్‌లో 66.89 శాతం, సెకండియర్‌లో 71.37 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఇంటర్ ఫలితాల్లో గతేడాది కంటే పాస్ పర్సంటేజ్ పెరిగిందని భట్టి చెప్పారు. ఈ ఏడాది ఫలితాల్లో అమ్మాయిలదే పైచేయని డిప్యూటీ సీఎం భట్టి

..మిగతా 2 లో



# పార్లమెంటే అత్యున్నతం

- దీనికి అతీతంగా ఏదీ లేదు
- భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్
- న్యాయవ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం
- రాజ్యసభ ఎంపీ, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్

విశాలభారతి,స్టేట్ బ్యూరో:

సుప్రీంకోర్టుకు సంబంధించి భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో ఆయన మరోసారి తన అభిప్రాయాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. పార్లమెంటు ప్రజాస్వామ్యం అత్యున్నతమైనదని, దానిని మించిన అధికారం లేదని ఆయన మంగళవారం అన్నారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి.న్యాయవ్యవస్థ హద్దులు మించిన

..మిగతా 2 లో


# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

బుధవారం, హైదరాబాద్ 23.04.2025

24 క్యారెట్లు 99,215.00 | కిలో వెండి 1,07,878.00 | 38 °C | సంపుటి:3 | సంచిక:172

www.vishalabharati.com


దక్షిణ కాశ్మీర్‌లోని ప్రధాన పర్యాటక కేంద్రం పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు మంగళవారం విరుచుకుపడి ముగ్గురు వ్యక్తులను హతమార్చినట్లు, కనీసం 20 మందిని గాయపరచినట్లు అధికారులు వెల్లడించారు. అయితే, మృతుల సంఖ్య 27కి పైగానే ఉండవచ్చునని ఉన్నత స్థాయి అధికారి ఒకరు తెలియజేశారు. మృతుల సంఖ్యను ఇంకా నిర్ధారించుకుంటున్నట్లు జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు. 'ఇటీవలి సంవత్సరాల్లో మనం చూసిన దాని కన్నా దాడి మరింత పెద్దదే' అని ఆయన 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు.


# జెకె టూరిస్టులపై ఉగ్రవాదుల కాల్పులు

## 27 మందికి పైగా మృతి, ఇంకా పెరిగే అవకాశాలు

- బైసరన్ లోయలో కొండ దిగివచ్చి టూరిస్టులపై కాల్పులు
- క్షతగాత్రుల తరలింపునకు హెలికాప్టర్ వినియోగం
- ఉగ్రవాదులది పిరికిపంద చర్య ఎవర్నీ వదిలిపెట్టం - ప్రధాని మోదీ
- ఇది క్షమించరాని ఘటన.. జమ్మూకశ్మీర్ ఉగ్రదాడి ఘటనపై రాష్ట్రపతి
- ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాడాలి
- కాంగ్రెస్ సీనీయర్ నేత రాహుల్ గాంధీ
- మృతుల కుటుంబాలకు నా సానుభూతి: సీఎం ఒమర్ అబ్దుల్లా



విశాలభారతి,స్టేట్ బ్యూరో:



మంగళవారం మధ్యాహ్నం సుమారు 3 గంటటకు ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొండ దిగివచ్చి టూరిస్టులపై కాల్పులు ప్రారంభించారు. సుదీర్ఘ హరిత మైదానం కారణంగా 'మినీ స్విట్జర్లాండ్'గా తరచు అభివర్ణిస్తుండే ఆ ప్రదేశాన్ని టూరిస్టులు తరచు సందర్శిస్తుంటారు. యుఎస్ ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ తన కుటుంబంతో భారత్‌లో నాలుగు రోజుల పర్యటనలో ఉన్న సమయంలో ఈ ఉగ్ర దాడి చోటు చేసుకుంది. వాన్స్ మంగళవారం రాజస్థాన్‌లో ఉన్నారు. దాడి ప్రదేశానికి సంబంధించినదిగా భావిస్తున్న ఒక వీడియోలో పలువురు రక్తమోడుతూ, చైతన్యరహితంగా నేలపై పడి ఉండడం కనిపించింది. మహిళా టూరిస్టులు విలపిస్తూ, తమ సన్నిహితుల కోసం వెతుకుతుండడం కనిపించింది. 'నేను చాలా షాక్ తిన్నాను. మన సందర్శకులపై ఈ దాడి

..మిగతా 2 లో

# భాగస్వామ్య వృద్ధే ట్రంప్ ఆకాంక్ష

- యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్
- భారత్ పర్యటనలోనున్నా జేడీ వాన్స్
- అమెరికా ఇంధనం, రక్షణ హార్డ్వేర్లను కొనుగోలు చేయండి
- భారత శిల్పకళా నైపుణ్యం అబ్బురపరిచిండి



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటనలో పర్యటిస్తున్నారు. అమెరికాతో పాటు భారత్ కూడా అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటున్నట్లు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలిపారు. అమెరికా, భారత్ భాగస్వామ్యం వృద్ధి చెందాలన్నదే ట్రంప్ ఆకాంక్ష అని చెప్పారు. ఈ మేరకు రాజస్థాన్ రాజధాని జైపుర్లో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రసంగించారు వాన్స్. భారత శిల్పకళా నైపుణ్యం తనను అబ్బురపరిచిందన్నారు. భారత్ చరిత్ర, సంప్రదాయాలతో సుసంపన్నమైందని, భవిష్యత్తు పట్ల భారత్ దార్శనికత మెచ్చుకోదగినదని కొనియాడారు. అభివృద్ధి చెందేందుకు భారత్‌లో ఎన్నో అవకాశాలున్న జేడీ వాన్స్, భారతీయులమని ఇక్కడి వారు సగర్వంగా చెప్పుకుంటారన్నారు. ఏదో సాధించాలనే

..మిగతా 2 లో



# రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

- లగచర్లలో పోలీసులు ప్రజలను చిత్ర హింసలు పెట్టారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

..మిగతా 2 లో

## నేడే హైదరాబాద్ స్థానిక

# సంస్థల ఎమ్మెల్సీ ఓటింగ్

- 22 ఏళ్ల తర్వాత ఎన్నికలు.. ఎంఐఎం, బీజేపీ మధ్య పోటీ
- 112 మంది ఓటర్లు ఉండగా 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫిషియోలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:




హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి 22 ఏళ్ల తర్వాత ఎన్నిక జరుగుతోంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగే ఈ ఎన్నికలో మొత్తం 112 మంది ఓటర్లు ఉండగా 81 మంది కార్పొరేటర్లు, 31 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు ఉన్నారు. హైదరాబాద్ జిల్లాకు చెందిన కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా రెండు పోలింగ్ స్టేషన్లను

..మిగతా 2 లో



# ఉత్తరప్రదేశ్‌లో లేడీ అఘోరీ అరెస్ట్

- మహిళ ఫిర్యాదుతో అదుపులోకి తీసుకున్న పోలీసులు

2 లో

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి
- భూ భారతి చట్టం ద్వారా పరిష్కారానికి కృషి
- ఎల్.ఆర్.ఎస్ ఫీజులో 25% రాయితీ గడువు పొడిగింపు ఉండదు
- ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఎల్.ఆర్.ఎస్ పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి



విశాలభారతి,స్టేట్ బ్యూరో:

పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో

..మిగతా 2 లో




# సివిల్స్ తుది ఫలితాలు విడుదల

- టాప్-10 ర్యాంకర్లు
- సత్తా చాటిన తెలుగు విద్యార్థులు

విశాల భారతి,స్టేట్ బ్యూరో:

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (UPSC 2024).. అఖిల భారత సర్వీసుల్లో నియామకాల కోసం నిర్వహించిన సివిల్ సర్వీసెస్ 2024 పరీక్ష తుది ఫలితాలను ప్రకటించింది. ఫలితాలను యూపీఎస్సీ మంగళవారం (ఏప్రిల్ 22) మధ్యాహ్నం విడుదల చేసింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (UPSC 2024).. అఖిల

..మిగతా 2 లో


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
23.04.2025
హైదరాబాద్
epaper:vishalabharathi.com
www.vishalabharathi.com


# అమ్మాయిలదే హవా

తరువాయి భాగం

విక్రమార్క తెలిపారు. ఇంటర్ ఫస్టియర్‌లో బాలికలు 73 శాతం, ఇంటర్ సెకండియర్‌లో 77.73 శాతం ఉతీర్ణత సాధించారని వెల్లడించారు. మే 22 నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఉంటాయని.. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఇంటర్ బోర్డు వారం గడువు ఇచ్చినట్లు పేర్కొన్నారు. పాసైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడొద్దని ధైర్యం చెప్పారు. కాగా, ఇంటర్ మొదటి, రెండో సంవత్సరం పరీక్షలకు మొత్తం 9,97,012 మంది విద్యార్థులు హాజరయ్యారు.

విద్యార్థులు తమ ఫలితాలను తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ www.tgbie.cgg.gov.inలో చూసుకోవచ్చని బోర్డు అధికారులు తెలిపారు. అలాగే ఈసారి ప్రతీ విద్యార్థి మొబైల్ ఫోన్‌కు ఫలితాల లింక్ పంపనున్నట్లు వెల్లడించారు. లింక్‌పై క్లిక్ చేసి హాల్ టికెట్ వివరాలు నమోదు చేసి ఫలితాలు పొందవచ్చని చెప్పారు. గతంలో సర్వర్ డౌన్ లాంటి సమస్యలు ఎదురైన అనుభవాల నేపథ్యంలో ఈసారి అలాంటి సాంకేతిక సమస్యలు ఎదురవకుండా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ప్రత్యేక చర్యలు తీసుకుందని తెలిపారు. కాగా, ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఇంటర్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు. ఫలితాల నేపథ్యంలో ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య సోమవారం విద్యార్థుల మొబైల్ ఫోన్లకు సంక్షిప్త సందేశం (ఎస్ఎంఎస్) పంపారు. 'పరీక్షల్లో జయాపజయాలు సహజం. ఫెయిలయ్యారనో, ఆశించిన విధంగా మార్కులు రాలేదనో నిరుత్సాహ పడవద్దు. మరింత శ్రమించండి.. రెట్టింపు పట్టుదలతో పోరాడండి. విజయం మీ బానిస అవుతుంది' అంటూ స్ఫూర్తిదాయక సందేశాన్ని పంపారు. ప్రతి విద్యార్థికీ ప్రత్యేక నైపుణ్యం ఉంటుందని, వారి ప్రతిభను కేవలం మార్కుల ఆధారంగా అంచనా వేయలేమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించాలని, వారికి అండగా నిలబడాలని సూచించారు. ఫలితాల అనంతరం మానసిక ఆందోళనతో ఉన్న విద్యార్థులు టెలీమానస్ టోల్‌ఫ్రీ నంబర్ 1800 891 4416కు కాల్ చేయవచ్చని అన్నారు. కాగా, మార్చి 5వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరిగిన ఇంటర్ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 9,96,971 మంది విద్యార్థులు హాజరయ్యారు.



# పార్లమెంటే అత్యున్నతం

తరువాయి భాగం

చర్యలపై ఆయన మళ్లీ ప్రస్తావించారు. పార్లమెంటు అత్యున్నత స్థానం కలిగిన సంస్థ అని. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులే రాజ్యాంగ రూపురేఖలను నిర్ణయించే హక్కును కలిగి ఉంటారని తెలిపారు. రాజ్యాంగంపై వారికే తుది హక్కు ఉంటుందన్నారు. ఎవ్వరూ దానికంటే పై స్థాయిలో ఉండలేరని జగదీప్ ధన్‌ఖర్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

రాజ్యాంగం ఎలా ఉండాలో, అందులో ఎలాంటి సవరణలు చేయాలో నిర్ణయించుకునే పూర్తి హక్కు ఎంపీలకు ఉందని ఆయన అన్నారు. దీని కంటే పైన ఎవరూ లేరన్నారు. సుప్రీంకోర్టుపై ఉపరాష్ట్రపతి చేసిన వ్యాఖ్యలను ఒక వర్గం ప్రజలు విమర్శిస్తున్న తరుణంలో ఉపరాష్ట్రపతి చేసిన ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన అనేక బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండటంపై సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.

ఇప్పుడు సుప్రీంకోర్టు రాష్ట్రపతిని ఇచ్చిన కాల పరిమితిలో పని చేయమని అడుగుతోంది. బిల్లులపై నిర్ణయం తీసుకోవాలని కోరుతోంది. రాష్ట్రపతి నిర్ణయం తీసుకోకపోతే బిల్లులు అమలు చేయబడినట్లుగా పరిగణించబడతాయని కోర్టు చెబుతోంది. పరిస్థితి ఎలా ఉందంటే, కోర్టు స్వయంగా పార్లమెంటును నడపాలని కోరుకుంటుంది. తమిళనాడు కేసులో తీర్పు ఇస్తూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద ఉన్న అధికారాలను కోర్టు ఉపయోగించుకుంది. దీని ప్రకారం, ప్రజా ప్రయోజనాల కోసం ఏదైనా నిర్ణయం తీసుకునే అధికారం తమకు ఉందని, ఇది మొత్తం దేశానికి వర్తిస్తుందని పేర్కొంది. దీనిపై కూడా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ, ఆర్టికల్ 142 కింద కోర్టు ఒక అణువుపై అధికారం సంపాదించిందని పేర్కొన్నారు. తాను ఇచ్చిన ఈ ప్రకటన జాతీయ ప్రయోజనాల కోసమేనని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. రాజ్యసభ ఎంపీ, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ఉపరాష్ట్రపతి చేసిన ప్రకటనను ఖండించారు. ఈ వ్యాఖ్యలు సుప్రీంకోర్టు వంటి గౌరవనీయమైన సంస్థ పట్ల అవమానకరంగా ఉన్నాయన్నారు. న్యాయవ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయస్థానాల స్వతంత్రతను గౌరవించడం ప్రతి పదవిలో ఉన్నవారి కర్తవ్యమని ఆయన గుర్తు చేశారు. విభజన రేఖలు మరింత లోతుగా మారుతున్న ఈ సమయంలో, ప్రజాస్వామ్య సంస్థలపై నమ్మకాన్ని పటిష్టంగా పెంచాల్సిన అవసరం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ వ్యవస్థల మధ్య సమతుల్యత కాపాడేందుకు జాగ్రత్తగా వ్యవహరించాలని ఈ సందర్భంగా కోరారు.

# రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి

**- లగచర్లలో పోలీసులు ప్రజలను చిత్ర హింసలు పెట్టారు**

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

విశాలభారతి,స్టేట్ బ్యూరో :

రాష్ట్ర ముఖ్యమంత్రిగా, హోం మినిస్టర్‌గా, కొడంగల్ ఎమ్మెల్యేగా లగచర్లలో పోలీసులు చేసిన దౌర్జన్యానికి బాధ్యత తీసుకొని.. సిగ్గు ఉంటే ముక్కు నేలకి రాసి రేవంత్ రెడ్డి రాజీనామా రాయాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనపై ఎన్‌హెచ్ఆర్సీ సంచలన విషయాలు బయటపెట్టారు. లగచర్ల రైతులను కొట్టి, శారీరకంగా హింసించారని జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC) దర్యాప్తు బృందం నిర్ధారించిన సంగతి తెలిసిందే. మంగళవారం నందినగర్‌లో కేటీఆర్ నివాసంలో ఆయనను లగచర్ల బాధితులు కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. లగచర్లలో ఎక్స్‌ట్రాలు చేసి ప్రజలను చిత్రహింసలు పెట్టి, ఆడపిల్లల మీద అఘాయిత్యాలకు పాల్పడ్డ పోలీస్ అధికారులను డిస్మిస్ చేయాలని నేను రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను అని తెలిపారు. భూసేకరణ కూడా చట్ట విరుద్ధంగా జరిగిందని ఎన్‌హెచ్ఆర్సీ చెప్పింది. దొంగచాటుగా భూసేకరణ చేయడం ఆపకపోతే కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ అవుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. లగచర్ల రైతులను పోలీసులు చిత్రహింసలు పెట్టి, దారుణంగా కొట్టారని ఎన్‌హెచ్ఆర్సీ రిపోర్ట్‌లో చెప్పారు. సొంత నియోజకవర్గ రైతులను దారుణంగా కొట్టించిన రేవంత్ రెడ్డికి సిగ్గు, ఇజ్జత్ ఉంటే ఈపాటికి రాజీనామా చేయాలి. కానీ రేవంత్ రెడ్డికి ఇజ్జత్ లేదు. పోలీసులు తమపై లైంగిక దాడి చేశారని లగచర్ల మహిళలు ఎన్‌హెచ్ఆర్సీ బృందానికి తెలిపారు. రాత్రిపూట గ్రామంపై పోలీసులు దాడి చేసి మహిళల తొడలపై దారుణంగా కొట్టి, కొట్టినట్టు జడ్జి ముందు చెప్తే ఇంకా దారుణంగా కొడతామని బెదిరించారని గిరిజన మహిళలు ఎన్‌హెచ్ఆర్సీ వాళ్లకు చెప్పారని కేటీఆర్ తెలిపారు

# భాగస్వామ్య వృద్ధే ట్రంప్ ఆకాంక్ష

తరువాయి భాగం: తపన భారతీయుల్లో అధికం అని చెప్పారు. భారతదేశం తన మార్కెట్లలో అమెరికాకు యాక్సెస్ ఇవ్వాలని జేడీ వాన్స్ పిలుపునిచ్చారు. అంతేకాకుండా అమెరికా ఇంధనం, రక్షణ హార్డ్వేర్లను కొనుగోలు చేయాలని చెప్పారు. అత్యాధునిక టెక్నాలజీ, రక్షణ, వాణిజ్యం, ఇంధన రంగాల్లో అమెరికా, భారత్ కలిసి సాధించాల్సినవి చాలా ఉన్నాయని అన్నారు. 21వ శతాబ్దపు భవిష్యత్తును భారత్, అమెరికాల బలం నిర్ణయిస్తుందని చెప్పారు. దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు న్యాయంగా ఉండాలన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్- భారత్ వంటి స్నేహితులతో కలిసి మెరుగైన భవిష్యత్తును నిర్మించుకునేలా ప్రపంచ వాణిజ్యాన్ని తిరిగి సమతుల్యం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని కొనియాడిన జేడీ వాన్స్- మోదీ పొందిన అప్రూవల్ రేటింగ్స్ వల్ల తనకు అసూయ కలిగిందని గత రాత్రి ఆయనతో చెప్పినట్లు వెల్లడించారు.అంతకుముందు, జేడీ వాన్స్, ఢిల్లీ వేదికగా సోమవారం సాయంత్రం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఇరు దేశాల నేతల మధ్య వాణిజ్యం, సుంకాలు, ప్రాంతీయ భద్రతతోపాటు పలు ద్వైపాక్షిక అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం. తాజాగా ఇదే విషయాన్ని వాన్స్ ధ్రువీకరించారు. మరోవైపు, అమెరికా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జేడీ వాన్స్ భారత్ పర్యటనకు రావడం ఇదే తొలిసారి. ఆయన వెంట భార్య ఉషా వాన్స్, ముగ్గురు పిల్లలతో పాటు ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధులు ఉన్నారు.

# జెకె టూరిస్టులపై ఉగ్రవాదుల కాల్పులు

తరువాయి భాగం

ఘోరాతిఘోరం. ఈ దాడికి పాల్పడినవారు పశువులు, మానవత్వం లేనివారు, ఖండనార్హులు. గర్హించేందుకు మాటలు చాలవు. మృతుల కుటుంబాలకు నా సానుభూతి' అని సిఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ఏళ్ల తరబడి తీవ్రవాదం కింద కొట్టుమిట్టాడిన తరువాత కాశ్మీర్ పర్యాటకుల రాకతో కళకళలాడుతున్న సమయంలో ఈ దాడి జరిగింది. 38 రోజుల అమర్‌నాథ్ యాత్ర జూలై 3న ప్రారంభం కానున్నది. క్షతగాత్రుల తరలింపునకు హెలికాప్టర్‌ను అధికారులు నియోగించారు. క్షతగాత్రులు కొందరిని స్థానికులు తమ గుర్రాలపై మైదానంలో నుంచి తీసుకువచ్చారని అధికారులు తెలియజేశారు. గాయపడిన 12 మంది టూరిస్టులను ఆసుపత్రిలో చేర్చుకున్నట్లు, వారందరి పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు పహల్‌గామ్ ఆసుపత్రిలో ఒక వైద్యుడు చెప్పారు.

'నా భర్తను తలపై కాల్చారు, మరి ఏడుగురు కూడా ఈ దాడిలో గాయపడ్డారు' అని ఒక మహిళ ఫోన్‌లో 'పిటిఐ'తో చెప్పారు. ప్రాథమిక వార్తల ప్రకారం, ఉగ్రవాదులు బైసరన్ చుట్టూ ఉన్న దట్టమైన పైన్ అడవిలో నుంచి వచ్చారు. ఆ ప్రదేశం 1980 దశకంలో బాలీవుడ్ చిత్ర నిర్మాతలు, దర్శకులకు ప్రీతిపాత్రమైనది. ఉగ్రవాదుల దాడి వార్త నగరానికి చేరగా ఆర్మీ, సిఆర్‌పిఎఫ్, స్థానిక పోలీసులు హుటాహుటిని బైసరన్ మైదానానికి తరలివెళ్లారని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు తెలిపారు. ఉగ్ర ముష్కరుల కోసం పెద్ద ఎత్తున గాలింపు ప్రారంభించినట్లు, భద్రతా దళాలు అన్ని వైపుల నుంచి గాలిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. మంగళవారం మధ్యాహ్నం వరకు పర్యాటకులతో కళకళలాడుతున్న పహల్‌గామ్ రిసార్ట్ ఉగ్ర దాడి అనంతరం నిర్మానుష్యంగా మారిపోయిందని, పర్యాటకులు ప్రాణ భయంతో ఆ ప్రదేశాన్ని వీడారని అధికారులు చెప్పారు.

**జెకెకు వెళ్లాలని అమిత్ షాకు ప్రధాని మోడీ ఆదేశం**

జమ్మూ కాశ్మీర్‌లో టూరిస్టులపై ఉగ్ర దాడి నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాతో మాట్లాడి, పరిస్థితిని సరిదిద్దేందుకు తగిన చర్యలు అన్నీ తీసుకోవలసిందిగా కోరారు. కేంద్రపాలిత ప్రాంతం జెకెను సందర్శించాలని అమిత్ షాను మోడీ కోరినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. పర్యాటకులపై ఉగ్ర దాడిని ప్రధాని నరేంద్ర మోడీ, జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా,, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, తదితరులు తీవ్రంగా ఖండించారు.

**శ్రీనగర్‌కు అమిత్ షా పయనం**

పహల్‌గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో జమ్మూ కాశ్మీర్‌లో పరిస్థితిని సమీక్షించేందుకు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా మంగళవారం రాత్రి ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శ్రీనగర్ వెళ్లారని అధికార వర్గాలు తెలియజేశాయి. దేశ రాజధానిలో ఉన్న జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర హోమ్ శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఐబి డైరెక్టర్ తపన్ డెకా, కొద్ది మంది సీనియర్ అధికారులు అమిత్ షా వెంట వెళ్లారు. 'పహల్‌గామ్‌లో పర్యాటకులపై ఉగ్ర దాడికి ఆవేదన చెందాను. మృతుల కుటుంబాలకు నా సానుభూతి. ఈ పైశాచిక కృత్యంలో పాల్గొన్నవారిని క్షమించేది లేదు. వారిపై విరుచుకుపడతాం' అని అమిత్ షా తెలిపారు.

**ఇది క్షమించరాని ఘటన**

**- జమ్మూకశ్మీర్ ఉగ్రదాడి ఘటనపై రాష్ట్రపతి**

జమ్మూకశ్మీర్ పహల్గామ్ టెర్రర్ ఎటాక్ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీన్ని అత్యంత హేయమైన ఘటనగా పేర్కొన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్ షేర్ చేశారు. ఇది క్షమించరాని ఘటన అని ఆమె పేర్కొన్నారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

**ఉగ్రవాదులది పిరికిపంద చర్య ఎవర్నీ వదిలిపెట్టం**

**- ప్రధాని మోదీ**

జమ్ముకశ్మీర్, పహల్గామ్లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ దారుణమైన చర్య వెనుక ఉన్న వారిని ఎవర్నీ వదిలిపెట్టమని, వారిని చట్టం ముందు నిలబెడతామని అన్నారు.ఉగ్రదాడిలో తమ బంధు, మిత్రులను కోల్పోయినవారికి ప్రధాని మోదీ తన సంతాపాన్ని తెలిపారు. 'గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. బాధిత కుటుంబాలకు సాధ్యమైనంత సాయం అందిస్తాం' అని మోదీ అన్నారు.

**ఉగ్రవాదంపై యావద్దేశం కలిసికట్టుగా పోరాడాలి**

**- కాంగ్రెస్ సినియర్ నేత రాహుల్ గాంధీ**

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రదాడిని సీనియర్ నేత రాహుల్ గాంధీ ఖండించారు. ఉగ్రవాదంపై పోరుకు యావద్దేశం కలిసికట్టుగా పోరాడాలని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉగ్రదాడి పరికిపందల చర్య. ఈ దాడిలో పలువురు పర్యాటకులు మృతిచెందడం, మరికొందరు గాయపడటం కలిచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరలో కోలుకోవాలని కోరుకుంటున్నారు. జమ్మూకశ్మీర్‌లో మామూలు పరిస్థితి నెలకొందంటూ ఉత్తుత్తి మాటలు చెప్పడానికి బదులు ప్రభుత్వం జవాబుదారీతనం తీసుకోవాలి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుని అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలి'' అని రాహుల్ గాంధీ అన్నారు.

**లక్షిత దాడులు మానవత్వానికే మచ్చ**

**- మల్లికార్జున్ ఖర్గే**

లక్షితదాడులు మానవత్వానికే మచ్చ అని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఇలాంటి పరికిపంద చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. సరిహద్దు ఉగ్రవాదంపై పోరాటానికి యావద్దేశం ఐక్యంగా నిలబడాలని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోందని అన్నారు.

## ఉగ్రదాడిలో హైదరాబాద్ వాసి మృతి

జమ్మూకశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు పేట్రేగిపోయారు. అనంత్ నాగ్ జిల్లా పహల్గాంలో పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 27 మంది పర్యాటకులు మృతి చెందగా, పదుల సంఖ్యలో పర్యాటకులు గాయపడ్డారు. మృతుల్లో విదేశీయులు కూడా ఉన్నట్లు సమాచారం. ముష్కరులు జరిపిన ఉగ్రదాడిలో మృతి చెందినవారిలో హైదరాబాద్‌కు చెందిన మనీష్ రంజన్ అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. ఈయన ఇంటెలిజెన్స్ బ్యూరోలో ఉద్యోగం చేస్తున్నాడు. మనీష్ రంజన్ కుటుంబ సభ్యులతో కలిసి కశ్మీర్‌లో పర్యటనకు వెళ్లారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరన్ ప్రాంతంలో ఉండగా ఒక్కసారిగా ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో అతడు ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు అధికారులు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక

తరువాయి భాగం

కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు.ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు. ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడెల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరుపేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# సివిల్స్ తుది ఫలితాలు విడుదల

తరువాయి భాగం

భారత సర్వీసుల్లో నియామకాల కోసం నిర్వహించిన సివిల్ సర్వీసెస్ 2024 పరీక్ష తుది ఫలితాలను ప్రకటించింది. ఫలితాలను యూపీఎస్సీ మంగళవారం (ఏప్రిల్ 22) మధ్యాహ్నం విడుదల చేసింది. ఈ ఫలితాల్లో పలు రాష్ట్రాలకు చెందిన వారితోపాటు.. తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు విద్యార్థులు సత్తా చాటారు. శక్తి దూబే అఖిల భారత స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి అగ్రస్థానంలో నిలిచారు.. అభ్యర్థులు ఫలితాలను తెలుసుకునేందుకు.. UPSC అధికారిక వెబ్‌సైట్ upsc.gov.in ని సందర్శించండి.. ఇక్కడ రోల్ నంబర్, పేరు ఎంటర్ చేయడం ద్వారా తమ ఫలితాలను తనిఖీ చేయవచ్చు. ఇంటర్వ్యూ, ప్రధాన పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఈ తుది ఫలితాలను ప్రకటించారు. కమిషన్ మొత్తం 1009 మంది అభ్యర్థులను సిఫార్సు చేసింది.. ఇందులో జనరల్ కేటగిరీ నుండి 335 మంది, EWS నుండి 109 మంది, OBC నుండి 318 మంది, SC నుండి 160 మంది, ST కేటగిరీ నుంచి 87 మంది ఉన్నారు. IAS కి 180 మంది, IFS (ఇండియన్ ఫారిన్ సర్వీసెస్)కు 55 మంది, IPS కు 147 మంది ఎంపిక చేశారు.

యూపీఎస్సీ సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాల నుంచి కూడా విద్యార్థులు సత్తా చాటారు. వీరిలో.. ఇ.సాయి శివాని 11వ ర్యాంకు, బన్నా వెంకటేశ్‌కు 15వ ర్యాంకు, అభిషేక్ శర్మ 38, రావుల జయసింహారెడ్డి 46, శ్రవణ్‌కుమార్ రెడ్డి 62, సాయి చైతన్య జాదవ్ 68, ఎన్ చేతనరెడ్డి 110, చెన్నంరెడ్డి శివగణేష్‌రెడ్డి 119, చల్లా పవన్ కల్యాణ్ 146, ఎన్.శ్రీకాంత్ రెడ్డి 151, నెల్లూరు సాయితేజ 154, కొలిపాక శ్రీకృష్ణసాయి 190వ ర్యాంకులు సాధించారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి పోస్టుల భర్తీకి 2024 ఫిబ్రవరిలో నోటిఫికేషన్ వచ్చింది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించగా.. ఇందులో అర్హత సాధించిన వారికి యూపీఎస్సీ అదే ఏడాది..సెప్టెంబర్ 20 నుంచి 29వ తేదీ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించింది. అనంతరం మెయిన్స్‌లో సత్తా చాటిన వారికి.. ఇంటర్వ్యూలు 7 జనవరి 2025 నుండి 17 ఏప్రిల్ 2025 వరకు కొనసాగాయి.. ఇంటర్వ్యూలో మొత్తం 2845 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఎంపికైన అభ్యర్థులలో.. UPSC 241 మంది అభ్యర్థుల అభ్యర్థిత్వాన్ని తదుపరి ధృవీకరణ వరకు తాత్కాలికంగా ఉంచింది.

కాగా.. సివిల్స్‌లో అభ్యర్థులు సాధించిన మార్కుల జాబితాను 15 రోజుల్లోగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు యూపీఎస్సీ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది

## UPSC CSE 2024 టాప్ 10 జాబితా ఇదే..

- శక్తి దూబే
- హర్షిత గోయెల్
- డోంగ్రే అర్చిత్ పరాగ్
- షా మార్గి చిరాగ్
- ఆకాష్ గార్గ్
- కొమ్మల్ పునియా
- ఆయుషి బన్సాల్
- రాజ్ కృష్ణ ఝూ
- ఆదిత్య విక్రమ్ అగర్వాల్
- మాయాంక్ త్రిపాఠి

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
23.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





# బిజెపి మండల పార్టీ సమావేశం

విశాలభారతి,ఎల్కతుర్తి:
ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సన్నాహక సమావేశములో మండల కమిటీ కి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బొమ్మగాని సతీష్ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఏల్కతుర్తి మండల ప్రబారి ఈ కార్యక్రమంలో పాల్గొనీ పార్టీ బలోపేతానికి దిశ నిర్దేశం చేశారు.. గత ప్రభుత్వ పాలనలో చేసిన నిర్లక్షాన్ని ఇప్పుడున్న ఉన్న ప్రభుత్వం చేసే మోసాలను తెలుపుతూ రానున్న రోజుల్లో బీజేపీ అధికారం లోకి వచ్చే విధంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులుశక్తి కేంద్ర ఇన్చార్జ్ బూత్ ఇన్చార్జిలు అలాగే కార్యకర్తలు ముఖ్య నేతలు కార్యకర్తలు ఈ సమావేశము లో పాల్గొన్నారు

# ఉగ్రదాడి తీవ్ర ద్రిగ్భాంతికి గురి చేసింది

- మంత్రి పొన్నం ప్రభాకర్.



సైదాపూర్, విశాలాభారతి:
జమ్ము కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిలో హైదరాబాద్ కి చెందిన ఐబీ అధికారి మనీష్ రంజన్ మృతి పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేశారు. ఉగ్రదాడిలో ఐబీ అధికారి మనీష్ రంజన్గా మృతి పై డీజీపీ జితేందర్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.మనీష్ రంజన్ మృతి పట్ల సంతాపాన్ని తెలుపుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి లో 20 మందికి పైగా మృతి చెందడం తీవ్రంగా కలిచివేసిందని ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## కాంగ్రెస్ లో పలువురు చేరికలు

బాల్కొండ,విశాలభారతి:
కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామానికి చెందిన దూదేకుల సంఘం సభ్యులు దాదాపు 50 మంది బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల విధేయతను ప్రకటిస్తూ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చేరిన వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బస్సు తప్ప అంతా తుస్సే..

- రేవంత్ రెడ్డి పాలనలో ఎవరు సంతోషంగా లేరు
- నాయకులందరం కలిసి పని చేస్తున్నాం
- పటాన్ చెరులో గులాబీ జెండా ఎగరేస్తాం
- వరంగల్ కు వేలాదిగా వెళ్దాం..సభ విజయవంతం చేద్దాం
- బీఆర్ఎస్ పటాన్ చెరు కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి



పటాన్ చెరు,విశాలభారతి
కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో బస్సు తప్ప అంతా తుస్సేనని బీఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఎవరు సంతోషంగా లేరని చెప్పారు. ఈ నెల 27న వరంగల్ ఎల్కతూర్తిలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రపురం, భారతి నగర్ డివిజన్లు, తెల్లాపూర్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సన్నాహక సమావేశానికి ఆదర్శ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గులాబీ జెండాపై గెలిచిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పార్టీ వీడిన బీఆర్ఎస్ బలంగా ఉన్నదని, సన్నాహక సమావేశాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం చెందిందని, మళ్లీ కెసిఆర్ పాలన కోసం తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు సూచనల మేరకు పార్టీ బలోపేతానికి నియోజకవర్గంలోని నాయకులందరం కలిసి పనిచేస్తున్నామని, జరగబోయే ఏ ఎన్నికనా గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అధిష్టానం వరంగల్ సభ కోసం తమకిచ్చిన లక్ష్యాన్ని మించి పటాన్ చెరు నియోజకవర్గం నుండి పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజలను





తరలించబోతున్నామన్నారు. రజతోత్సవ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆదర్శ రెడ్డి పిలుపునిచ్చారు.

**14 ఏళ్లు పోరాడింది..10 ఏళ్లు పాలించింది బీఆర్ఎస్..**


భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తెలంగాణ సాధన కోసం 14 ఏళ్లు పోరాడి, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదని భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తమ పార్టీ ప్రజల కోసం పని చేసిందని చెప్పారు. ప్రజలను మాయ మాటలు చెప్పే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కేవలం కేసీఆర్, కేటీఆర్ లకు నిందించడమే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రజల కోసం, పనుల కోసం ప్రశ్నిస్తే అరెస్టు చేసి తమ గొంతు నొక్కుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, కుమార్ గౌడ్, మల్లేపల్లి బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్, దేవేందర్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు రాణి యాదవ్, బీఆర్ఎస్ యువనేత పృధ్వీరాజ్, శ్రీధర్ చారి, మాణిక్ యాదవ్, బూన్, రాజేష్, షేక్ రఫీక్, అజీముద్దీన్, తొంట కృష్ణకాంత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కీసరలో లైకా కాయిన్ స్కీంల పేరుతో ఘరానా మోసం

- చెయిన్ సిస్టమ్ లో లైకా కాయిన్ లాభాలు అంటూ కుచ్చు టోపీ.
- 10 వేలు పెడితే 30 వేలు లాభాలు వస్తాయంటూ ఏరా

కీసర, విశాలభారతి:
కీసరలో లైకా కాయిన్ పేరుతో మోసాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్న ఘరానా మోసగాళ్లు.10 వేల రూపాయలు పెడితే 30 వేల రూపాయలు లాభాలు వస్తాయని నమ్మబలికిన పెట్టిన మాయగాళ్ళు.పెట్టిన పెట్టుబడికి రెండింతల లాభాలు అంటూ నమ్మించి మోసాలకు కేటుగాళ్లు పాల్పడ్డారు. కీసరకు చెందిన రాగుల శ్రీరంగం లైకా కాయిన్ లో డబ్బులు పెడితే పెట్టిన డబ్బులకు మరింత లాభం వస్తాయని అతి ఆశకు పోయి లైకా కాయిన్ 11 లక్షల రూపాయలు డబ్బులు పెట్టాడు.చివరికి నమ్మిన స్నేహితుడే స్వామి నట్టేట ముంచుతాడని మరిచిపోయాడు. చివరికి మోసపోయానని తెలుసుకున్న బాధితుడు రాగుల శ్రీరంగం మోసపోయామని గ్రహించి మంగళవారం కీసర పోలీస్ స్టేషన్ లో స్వామిపై ఫిర్యాదు చేశారు.
విషయం తెలుసుకున్న మరి కొందరు బాధితులు వీరేంద్ర,బ్రహ్మ చారిలు కూడా కీసర పోలీసులను ఆశ్రయించినారు. కీసర సి ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ బాధితులు నుండి ఫిర్యాదు వచ్చింది ఎలా అసలు లైకా కాయిన్ లో డబ్బులు ఎవరు పెట్టించారు. అలాగే ఎంత వరకు లైకా కాయిన్ లో




డబ్బులు పెట్టారు అనే కోణంలో విచారణ చేస్తున్నామని తెలిపారు.ఇలా ఆన్ లైన్ ద్వారా అమాయక ప్రజలను కొందరు మోసగాళ్లు మోసం చేస్తున్నారు అని ప్రజలకు తెలిసే విధంగా ప్రకటనలు చేస్తున్న ఇలా మోసపోతున్నారని అన్నారు. ఇరుగు పొరుగు వారు చెప్పిన బంధువులు చెప్పిన ఆన్ లైన్ లో డబ్బులు పెట్టొద్దు పెట్టీ మోస పోవద్దు అని మీడియా ద్వారా తెలిపారు.బాధితుల పిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నా కీసర పోలీసులు.

# ఉత్తరప్రదేశ్‌లో లేడీ అఘోరీ అరెస్ట్

- మహిళ ఫిర్యాదుతో అదుపులోకి తీసుకున్న పోలీసులు

విశాలభారతి,స్టేట్ బ్యూరో :
లేడీ అఘోరీకి మోకిలా పోలీసులు ఊహించని షాక్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ లో అఘోరీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగ్నపూజల పేరుతో మహిళ నుండి 10 లక్షలు వసూలు చేసి మోసానికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొంది. తిరిగి డబ్బులు అడిగినందుకు అఘోరి అలియాస్ శ్రీనివాస్ చంపుతానంటూ బెదిరింపులు దిగారని పోలీసులకు కంప్లైంట్ చేసింది. ఈ నేపథ్యంలో...లేడీ అఘోరీకి మోకిలా పోలీసులు ఊహించని షాక్ ఇచ్చారు. ఉత్తరప్రదేశ్ లో అఘోరీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నగ్నపూజల పేరుతో మహిళ నుండి 10 లక్షలు వసూలు చేసి మోసానికి పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొంది. తిరిగి డబ్బులు అడిగినందుకు అఘోరి అలియాస్ శ్రీనివాస్ చంపుతానంటూ బెదిరింపులు దిగారని పోలీసులకు కంప్లైంట్ చేసింది. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. లేడీ అఘోరీని చీటింగ్ కేసులో అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్ ,మధ్య ప్రదేశ్ సరిహద్దుల్లో అఘోరీని అదుపులోకి తీసుకుని నగరానికి తీసుకువస్తున్నారు మోకిలా పోలీసులు. అఘోరీతో పాటు ఇటీవల తను వివాహం చేసుకున్న వర్షిణిని కూడా నగరానికి తరలిస్తున్నట్లు సమాచారం.రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండలం, ప్రొద్దుటూర్ మండలానికి చెందిన ఓ మహిళ లేడీ అఘోరీ మోసాలను ఇటీవల బయటపెట్టింది. లేడీ అఘోరీతో 6 నెలల క్రితం పరిచయం అయినట్లు తెలిపింది. పరిచయం అయిన 2 నెలల



తర్వాత ప్రొద్దుటూర్ లోని ప్రగతి రిసార్ట్స్ కు డిన్నర్ కు వచ్చిందని వెల్లడించింది. అప్పటి నుంచి తరచుగా ఫోన్ చేస్తూ వ్యక్తిగత విషయాలను తెలుసుకునేదని తెలిపింది. ఒక పూజ చేస్తే అంతా మంచి జరుగుతుందని మాయమాటలు చెప్పి నమ్మించిందని ఆ మహిళా వెల్లడించింది. లేడీ అఘోరీ మాటలు నమ్మి పూజకు అంగీకరించానని తెలిపింది.వారం రోజుల్లో పూజ చేద్దామని అందుకు ఖర్చుల కోసం రూ. 5 లక్షలు లేడీ అఘోరీ అకౌంట్ లో వేశానని తెలిపింది. ఆ తర్వాత పూజ కోసం యూపీలోని ఉజ్జయినిలోని ఫాం హౌస్ లోకి తీసుకెళ్లి పూజ చేసిందని తెలిపింది. మరుసటి రోజు మరో రూ. 5 లక్షలు తన అకౌంట్ లో వేయాలని లేకపోతే పూజ విఫలమై కుటుంబం నాశనమవుతుందని లేడీ అఘోరి భయపెట్టిందని చెప్పింది. అఘోరి మాటలకు భయపడిపోయి రూ. 5 లక్షలు అకౌంట్ లో వేశానని ఇలా మొత్తం రూ. 10 లక్షలు ముట్టజెప్పానని పోలీసుల ఫిర్యాదులో పేర్కొంది.దీన్ని అలుసుగా చేసుకుని అఘోరి మాతతో పూజ పూర్తి చేసుకున్నావు కనుక ఇంకా 5 లక్షలు ఇవ్వాలని లేదంటే నిన్ను, కుటుంబ సభ్యులను మంత్ర శక్తులతో అంతమొందిస్తానని.. బెదిరింపులకు పాల్పడ్డట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది.




# నేడే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓటింగ్

తరువాయి భాగం
ఏర్పాటు చేశారు. ఓ మైక్రో అబ్జర్వర్‌తో పాటు ఓ కౌంటింగ్ సూపర్ వైజర్, ఇద్దరు సహాయకులతో ఓ బృందాన్ని నియమించారు. బ్యాలెట్ పద్ధతిలో జరగనున్న ఈ పోలింగ్‌కు ఎక్స్ అఫిషియో సభ్యుల కోసం ఒక పోలింగ్ కేంద్రం, కార్పొరేటర్లకు మరో కేంద్రం ఏర్పాటు చేశారు.
ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నిక కోసం 250 మంది పోలీసుల బందోబస్తుతో పాటు మొత్తం 500 మంది సిబ్బంది ఎన్నిక విధుల్లో ఉండనున్నారు. అయితే ఈ ఎన్నికల్లో నోటా ఆప్షన్ ఉండదని విప్ కూడా ఉండదని ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటు వేయవద్దంటూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలపై పోలీసులకు ఫిర్యాదు చేశామని, ఎన్నికల కమిషన్‌కూ నివేదిక పంపించినట్లు వివరించారు.హైదరాబాద్ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ స్థానానికి ఎంఐఎం, బీజేపీ అభ్యర్థులు పోటీపడుతున్నారు. బీజేపీ అభ్యర్థిగా డాక్టర్ గౌతంరావు, ఎంఐఎం అభ్యర్థి మీర్జా రియాజ్ ఉల్ హాసన్ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉన్నాయి. బీఆర్ఎస్ ఓటింగ్‌లో సైతం పాల్గొనబోమని ప్రకటించింది. దీంతో ఎంఐఎం, బీజేపీ మధ్య పోటీ ఉండనుంది. మే 1న ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీకాలం ముగియనుండటంతో హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. అయితే ఈ సారి కూడా ఈ స్థానం ఏకగ్రీవం అవుతుందని భావించినప్పటికీ అనూహ్యంగా బీజేపీ రంగంలోకి దిగడంతో ఎన్నిక అనివార్యమైంది.అత్యధిక ఓట్లు ఎంఐఎంకు ఉండగా తర్వాత స్థానంలో బీజేపీ ఉంది. 40 మంది కార్పొరేటర్లు, 9 మంది ఎక్స్ అఫిషియో సభ్యులతో కలిపి ఎంఐఎంకు మొత్తం 49 మంది ఓట్లు ఉండగా బీజేపీకి 19 మంది కార్పొరేటర్లు, ఆరుగురు ఎక్స్ అఫిషియో సభ్యులతో కలిపి మొత్తం 25 ఓట్లు ఉన్నాయి. సంఖ్యాబలం లేకున్నా గెలుపోటములతో సంబంధం లేకుండా పోటీ చేయడమే లక్ష్యమని బీజేపీ ప్రకటించింది. గెలుస్తామనే ధీమాతోనూ ఉంది. అటు పోటీకి దూరంగా ఉన్న కాంగ్రెస్‌కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ అఫిషియో సభ్యులతో మొత్తం 14 ఓట్లు ఉన్నాయి. బీఆర్ఎస్కు 15 మంది కార్పొరేటర్లు, 9 మంది ఎక్స్ అఫిషియో సభ్యులతో కలిపి 24 ఓట్లు ఉన్నాయి. ఎన్నికలో ఎంఐఎంకే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని మజ్లిస్ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. కాగా ఈ నెల 25న ఓట్ల లెక్కింపు జరగనుంది.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
23.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com





## మజీద్ పుర గ్రామంలో మన ఊరి బడి పండుగ కార్యక్రమం

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**

రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం మజీద్ పూర్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మన ఊరి బడి పండుగ కార్యక్రమం నిర్వహించారు, సోమవారం రాత్రి గ్రామ ప్రజలు తల్లిదండ్రులు, విద్యార్థుల సమక్షంలో జరిగే మన ఊరి బడి పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్ రెడ్డి రంగారెడ్డి,విశిష్ట అతిథిగా ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి,ప్రధాన వర్త రవీంద్ర హాజరయ్యారు, ఈ కార్యక్రమం భాగంగా నక్క శ్రీనివాస్ యాదవ్ సహకారం తో ఆర్ ఓ ప్లాంట్ ను కూడ ప్రారంభం చేయడం జరుగుతుంది అని హెడ్మాస్టర్ విజయ భాస్కర్ రెడ్డి తో పాటు ఏఏపిసి చైర్ పర్సన్ నాగమణి వెంకటేష్ గౌడ్ అన్నారు.

## శభాష్ అనన్య..

- కూచిపూడి నాట్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్
- సన్మానించిన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**పటాన్ చెరు,విశాలభారతి**




తెల్లాపూర్ మున్సిపాలిటీకి చెందిన మందపురం అనన్య కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్ పాఠశాలలో పదో తరగతి చదువుతుంది. గత సంవత్సరం డిసెంబర్ 24న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కూచిపూడి నాట్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించింది. అందుకుగాను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అనన్యను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు చేకూరాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## మానవత్వం చాటిన హయత్ నగర్ సీఐ నాగరాజు

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**



హైదరాబాద్ నగరంలోని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి. నాగరాజు గౌడ్తో పాటు డ్రైవర్ ఏఆర్‌పీసీ రామకృష్ణ లు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళను చూసిన వెంటనే వారు తమ పెట్రోలింగ్ వాహనాన్ని అంబులెన్స్‌లో కి మార్చి, మానవత్వంతో స్పందించారు. ఆలస్యం చేయకుండా ఆమెను సమీప ఆసుపత్రికి అత్యవసర చికిత్స కోసం తీసుకెళ్లారు. ఈ ఘటనలో పోలీసుల వేగవంతమైన స్పందన ఒక జీవితాన్ని కాపాడింది. కేవలం విధిగా కాకుండా, మానవతా దృష్టితో స్పందించిన ఈ కార్యాచరణ ప్రజల్లో పోలీసుల పట్ల విశ్వాసాన్ని మరింతగా పెంపొందించి ,రాచకొండ పోలీసు శాఖ ఈ విధంగా తన సేవా తత్వాన్ని నిరూపించుకుంటోంది.

## వక్ఫ్ బిల్లును రద్దు చేసేంతవరకు ఐక్యంగా ఉద్యమించాలి

- ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్.

**సూర్యాపేట, విశాలభారతి:**




మైనారిటీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్ డిమాండ్ చేశారు. మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మమత బ్లాంకెట్ హాల్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "వక్ఫ్ సవరణ చట్టం2025 రాజ్యాంగ విరుద్ధం "అనే అంశంపై జరిగిన సెమినార్ కు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు నియమించిన జేపీసీలో ప్రతిపక్ష సభ్యులు సూచించిన ఒక్క సవరణను కూడా ఆమోదించకుండా నియంతృత్వంగా ఆమోదించడం సరైనది కాదన్నారు. మంద బలంతో తీసుకున్న నిర్ణయాలను ఎటువంటి ప్రజాస్వామిక చర్చలు లేకుండా అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రజాస్వామిక వాదులు మేధావులు ఖండించాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం గల దేశాన్ని ఏకపక్ష విధానాలతో రాతి యుగాల లోకి నెడుతున్న కేంద్ర ప్రభుత్వ ధమన నీతిని ఖండించాలని పిలుపునిచ్చారు. విభజన, విద్వేష రాజకీయాలు పెంచి పోషించే ఉద్దేశంతో తీసుకు వచ్చిన వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకునేంతవరకు జరిగే పోరాటాల లో సమాజంలో అన్ని వర్గాలు కలిసి రావాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం, వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకునేంతవరకు జరిగే పోరాటాలలో కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరూ మద్దతుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, ముస్లిం మత పెద్దలు మౌలానా ముజఫర్ అత్తర్ సాహెబ్, మమ్మద్ ఖలే ద్ అహ్మద్, ముక్తి మమ్మద్ అసలర్ సాహెబ్ , హమీద్ ఖాన్, మౌలానా నిజాముద్దీన్, ముక్తి హసన్, హాఫీస్ హమ్మద్ ఖలీల్ అమ్మద్, ఫక్రుద్దీన్,ముక్తి హమ్మద్ అబ్రార్ సాహెబ్, సిద్ధిక్, షేక్ అబ్దుల్లా, హ ఫీస్ రియాజ్, టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**



అబ్దుల్లాపూర్ మెట్టు బాటసింగారం గ్రామ పరిధిలో మంగళవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. బాటసింగారం గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంచంగి రాంబాబు కి దేశ్ముఖ్ రోడ్డు లో గుర్తుతెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడనే సమాచారంతో పంచాయతీ సెక్రెటరీ ఘటన స్థలానికి చేరుకొని 108 కి సమాచారం ఇచ్చారు. అనంతరం చేరుకున్న 108 సిబ్బంది అపస్మార్క స్థితిలో పడి ఉన్న వ్యక్తిని పరిశీలించి అప్పటికే చనిపోయినట్లుగా నిర్ధారించారు. గుర్తు తెలియని వ్యక్తికి సుమారు 30 నుండి 35 సంవత్సరాల వయసు ఉంటుందని అతను అదే గ్రామానికి చెందిన ఇందిరమ్మ కాలనీ పరిసర ప్రాంతాల్లో తిరుగుతాడని, అనారోగ్య కారణాలతోనే చనిపోయి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా అబ్దుల్లాపూర్మెట్ సీఐ అంజిరెడ్డి తెలిపారు.



## లెనిన్ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను నిర్మిద్దాం

- న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్

**సూర్యాపేట, విశాలభారతి:**

రష్యా విప్లవ రథసారధి విఐ లెనిన్ స్ఫూర్తి తో ప్రజా పోరాటాలను నిర్మిద్దామని న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 22న సిపిఐ (ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవం, మార్క్సిస్టు మహోపాధ్యాయులు వీ,ఐ లెనిన్ 155వ జయంతి సందర్భంగా మంగళ వారం సూర్యాపేటలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం నందు లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పార్టీ దిమ్మె పై పార్టీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఎం. డేవిడ్ కుమార్ మాట్లాడుతూ లెనిన్ 1870 ఏప్రిల్ 22 లో రష్యాలో ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడని గుర్తు చేశారు. లెనిన్ తల్లిదండ్రులతో పాటు వారి అన్న కూడా మార్క్సిస్టు రాజకీయాలతో కొనసాగారని, ఆ ప్రభావం లెనిన్ పై కూడా ఉందని తెలిపారు. లెనిన్ జీవితకాలం 54 ఏళ్లు, ఆయన రాజకీయ జీవితం మూడు దశాబ్దాలు కొనసాగితే ఆయన 40కి పైగా మార్క్సిస్టూ సైదాంతిక రాజకీయ సంపుటలను అనేక సమయాన్ని కేటాయిస్తూ అధ్యయనం చేస్తూ రచనలు చేశాడని కొనియాడారు. ఆయన రచించినా సైద్ధాంతిక రచనలు అనేక వెనుకబడిన దేశాలకు స్ఫూర్తిగా మిగిలాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు జ్వాల వెంకటేశ్వర్లు, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పార్టీ పట్టణ నాయకులు పెద్దింటి అశోక్ రెడ్డి, వీరబోయిన రమేష్, దండి ప్రవీణ్, దూదిపాల ప్రవీణ్, మందడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష, 4 వేల రూపాయల జరిమానా

- మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు.
- సూర్యాపేట రూరల్ ఎస్ ఐ.బాలు నాయక్

**సూర్యాపేట, విశాలభారతి:**



మద్యం తాగి వాహనం నడుపుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. వెంకటరమణ ముందు మంగళవారం హాజరు పరచగా జైలు శిక్ష, 4 వేల జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. సూర్యాపేట రూరల్ ఎస్ఐ ఎన్. బాలు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏప్రిల్ 18 సాయంత్రం సూర్యాపేట జనగాం క్రాస్ రోడ్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా ఒకరు పట్టుపడ్డారు. సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గౌరవనీయులు బి. వెంకటరమణ ఎదుట హాజరు పరిచగా ఒక రోజు జైలు శిక్షతోపాటు నాలుగు వెయ్యిల రూపాయల చొప్పున జరిమాన విధిస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ ఐ బాలు నాయక్ ,మాట్లాడుతూ..వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు.



## భూ భారతి చట్టం2025 ద్వారా అధికారాలు వికేంద్రీకరణ

- రైతులకు భూ భారతి చట్టం పై అవగాహన.
- జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, విశాలభారతి;**

భూ భారతి చట్టం 2025 ను అమలు పర్చటం ద్వారా అధికారాలు వికేంద్రీకరణ జరుగుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని సుమంగళి పంక్షన్ హాల్, పెన్ పహాడ్ పంక్షన్ హాల్ లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ గీతాలాపన చేసిన తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టం అమలులోనికి తీసుకొని రావటం జరిగిందని తదుపరి రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రెవిన్యూ సిబ్బందికి అవగాహన కల్పించటం జరిగిందని, ఇప్పుడు మండల స్థాయి లో భూ సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలో తెలుసుకునేందుకే ప్రజలకి చట్టం పై అవగాహన కల్పిస్తున్నామని, 23 మండలాలలో సదస్సు లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని, ప్రతి సమస్య కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి సూర్యాపేట వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని, కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రికరణ జరుగుతుందని సమస్యని బట్టి తహసీల్దార్, ఆర్ డి ఓ, కలెక్టర్ స్థాయి లో పరిష్కరించవచ్చని త్వరలో గ్రామ స్థాయి లో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారి (జిపిఓ) నియమించబోతున్నారని, దీనితో గ్రామ స్థాయి లో ప్రభుత్వ భూములకి రక్షణ ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ భూ భారతి చట్టం రైతన్నల చుట్టం అని ,ధరణి తో అధికారులు, రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ధరణి లోని వైఫల్యాలను ఏలా త్వరగా పరిష్కరించాలో నిపుణులు, మేధావులతో కమిటీ ఏర్పాటు చేసి, ప్రజల నుండి సలహాలు సూచనలు తీసుకొని మెరుగైన చట్టం రూపొందించారని పేర్కొన్నారు.ఇక భూసమస్యలన్ని పరిష్కారమవుతాయని తేలిపారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా పేదల భూములకి పటిష్టమైన భద్రత దొరుకుతుందని, ప్రజా ప్రభుత్వం మొదటి నుండి రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తుందని కొనియాడారు. ఈ సమావేశం లో ఆర్ డి ఓ వేణుమాధవ రావు,తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, లాల్ నాయక్, ఎంపిడిఓ లు బాలకృష్ణ రెడ్డి, వెంకటేశ్వర్లు,పిఎసిఎస్ చైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొప్పుల వేణా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా..

- రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం.

**సూర్యాపేట, విశాలభారతి:**

సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం పబ్లిక్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద మంగళవారం పేద ప్రజలకు సుమారు 400 మందికి అన్నదానం చేశారు. ఫ్రూట్ కటింగ్ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి స్వయంగా పాల్గొని పేద ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ భగవంతుడు దయతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజాద్ అలీ, సూర్యాపేట మున్సిపాలిటీ మాజీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ గుప్త, ఆర్యవైశ్య ప్రముఖులు వెంపటి శబరినాథ్, వంగవీటి రమేష్ , బిక్కు మల్ల కృష్ణ ,చల్లా లక్ష్మయ్య ,జూలకంటి నాగరాజు బజ్జూరి శ్రీనివాసు, వెంపటి రవితేజ యామ సంతోష్, శ్రీరంగం రాము తెర టపల్లి సతీష్, బెల్దే శ్రీనివాస్, రుద్రంగి రవి, గజ్జి నాగేందర్, గుండా లక్ష్మయ్య, దోగుపర్తి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



## మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారం

- మాజీ ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీ
- 27న జరిగే గులాబీ పండుగను విజయవంతం చేయండి

**విశాల భారతి,ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద ఈనెల 27న జరగబోయే బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ పనులను హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాజీ మంత్రివర్యులు మాజీ ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీ తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. అనంతరం మీడియా సమావేశంలో మహమ్మద్ అలీ మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఉన్న పదకాలకు పంగనామం పెట్టి కొత్త హామీలకు ఎగనామం పెట్టి ప్రజా పాలన పేరుతో మభ్యపెడుతూ రాష్ట్రాన్ని ఆగం చేస్తుందన్నారు. అనంతరం మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ సభ కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నాం గ్రేటర్ హైదరాబాద్ నుండి 50 వేల మంది ప్రజలతో సభ ప్రాంగణానికి ఈనెల 27న సాయంత్రం మూడు గంటలకు చేరుకుంటామన్నారు కేసీఆర్ ఒక్కరుగా ఉద్యమ నాయకుడిగా ముందుండి సబ్బండ వర్గాల ప్రజలతో మమేకమై ఉద్యమాన్ని భుజాన ఎత్తుకొని తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు అనేకమంది తెలంగాణ కోసం అమరులయ్యారు అని అన్నారు 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పైన వ్యతిరేకంగా ఉన్న ప్రజలు సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేసేందుకు సిద్ధంగ ఉన్నారు కాంగ్రెస్ హామీలు ఇచ్చుడు వరకే కానీ నిలబెట్టుకోవడంలో విఫలమైందని అన్నారు సభా పనులు వేగంగా జరుగుతున్నాయి సభ కోసం వచ్చే కార్యకర్తలకు అన్ని రకాల సదుపాయాలు చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్ యేల్తూరి స్వామి తంగేడ నగేష్ పోరెడ్డి రవీందర్ రెడ్డి కడారి రాజు గోల్లే నవీన్ సందెల నరేష్ అనిల్ మురళి తదితరులు పాల్గొన్నారు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
23.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## 38వ సారి రక్తదానం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

**గరిడేపల్లి, విశాలభారతి:**

గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామ పాఠశాల ఉపాధ్యాయుడు చారుగుండ్ల రాజశేఖర్ 38 వ సారి రక్తదానం చేసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు.ప్రాణాపాయ స్థితిలో ఉన్న వృద్ధ గిరిజన మహిళ బానోతు సీతమ్మకి ఓ పాజిటివ్ బ్లడ్ సర్జరీ కారణంగా అవసరం అని తెలుపగనే రక్తదానం చేసారు.రక్తదాతగా నిలిచి ప్రాణదాతగా మారిన చారుగుండ్ల రాజశేఖర్ విజయీభవ ట్రస్ట్ వ్యవస్థాపకుడు స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రాజశేఖర్. ఇప్పటి వరకు 38 సార్లు రక్తదానం చేసినందుకు పిఆర్ టియు గరిడేపల్లి అభినందనలు తెలిపినారు.

## గరిడేపల్లి మండల పాఠశాలల సమీక్ష సమావేశం



**గరిడేపల్లి, విశాలభారతి:**

202425 విద్యా సంవత్సరం సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న గరిడేపల్లి మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ , యంఎన్ఓ కె.కనకయ్య ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. సువర్ణ , డి. నాగమణి ఇట్టి కార్యక్రమంలో ,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు సి. ఆర్.పి. ఆర్ రామకృష్ణ, ఏ అశోక్ కుమార్, వెంకటేశ్వర్లు, రాములు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఎంఎల్ ఆవిర్భావ దినోత్సవం

**నూతనకల్, విశాలభారతి:**

ఏప్రిల్ 22న సిపిఐ (ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవం కామ్రేడ్ వీ,ఐ లెనిన్ 155వ జయంతిని నూతనకల్ మండల కేంద్రం లో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం లో (గునుగుంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రంలో) ఘనంగా నిర్వహించారు .ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దింటి రంగారెడ్డి జండా ఎగరవేశారు.ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్దింటి రంగారెడ్డి లు పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ లెనిన్ 1870 ఏప్రిల్ 22 లో రష్యాలో ఓల్గా నది ఒడ్డున ఒక చిన్న పట్టణంలో ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడని తల్లిదండ్రులు కూడా అభ్యుదయ భావాలు కలిగిన వారు కావటం కారణంగా సహజంగానే ఆ భావాలతో పెరిగినాడని తన అన్నను ఆదర్శంగా తీసుకొని కష్టపడుతూ చదువులో కూడా తోటి విద్యార్థుల కంటే ముందు వరుసలో నిలిచే వాడని అన్నారు . చదువుకుంటూనే మార్క్సిజన్ని అధ్యయనం చేస్తూ కార్మికవాడలో గ్రామీణ ప్రాంతాలు పరిశ్రమలు ఉన్న ప్రాంతాలలో తిరుగుతూ ప్రజల వద్దకు వెళుతూ విషయాలు తెలుసుకుని వారికి సంబంధించిన రచనలు చేసేవాడని అన్నారు.రష్యా ,చైనా కమ్యూనిస్టు పార్టీల విప్లవస్ఫూర్తితో ఇండియాలో కూడా భూస్వామ్య వ్యవస్థను కూలదోసి నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యసాధనగా చారిత్రక నేపథ్యంలో 1969 ఏప్రిల్ 22, సిపిఐ (ఎంఎల్) ఏర్పాటు ద్వారా ఇండియాలో విప్లవానికి బలమైన పునాదులు వేయడం జరిగిందని అన్నారు. నక్సల్ బరి స్ఫూర్తితో దేశంలో అనేక వర్గపోరాటాలు నిర్వహించి దేశానికి ఒక విప్లవ మార్గాన్ని సిపిఐ (ఎంఎల్ అందించిందని అన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు,దగ్గుల మల్లయ్య,మందడి భూపాల్ రెడ్డి,ముండ్ల మల్లయ్య,గడ్డం శ్రీను, జటంగి సతీష్,యలమకంటి దినేష్ పాల్గొన్నారు.





## ఇంటర్ ఫలితాలలో కోదాడ విద్యార్థుల ప్రభంజనం

**కోదాడ, విశాలభారతి:**

తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు మంగళవారం ప్రకటించిన పరీక్ష ఫలితాల్లో కోదాడ పట్టణంలోని శ్రీవిద్య, కవితా కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించారు. ఎంపీసీ విభాగంలో ఎం గాయత్రి 1000 మార్కులకు 992 మార్కులు, వై ప్రహర్షిని 991, సిహెచ్ కావ్య 990, శీలం శ్రావ్య 990 మార్కులు సాధించినారు. బైపీసీ విభాగంలో కే సౌమ్య 980 మార్కులు సాధించినారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో వైష్ణవి 465 మార్కులు, ఎస్కే సైఫా 464 మార్కులు, డి నరేందర్ 463 మార్కులు, బి జాహ్నవి 462 మార్కులు సాధించారని శ్రీవిద్య కాలేజీ ప్రిన్సిపాల్ కెమిస్ట్రీ వెంకటేశ్వరరావు, కవితా కాలేజీ ప్రిన్సిపల్ గద్దె రఘు, కరస్పాండెంట్ మాదాల శ్రీధర్ లు వెల్లడించారు. కళాశాలలో ఉత్తమమైన బోధనతోనే ఈ విజయం సాధించామని వారు పేర్కొన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విజేతలను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**దేవరుప్పల, విశాలభారతి:**

మండలంలోని సింగరాజుపల్లి, నిర్మాల గ్రామంలలో అంగన్వాడి కేంద్ర ప్రాంతంలో మంగళవారం పోషణ పక్షం సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ, గర్భిణీ బాలింతలకు పౌష్టికాహారం, చిరుధాన్యాలు పరిశుభ్రతల గురించి వివరించారు. ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారులకు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకల్లో భాగంగా తల్లులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గర్భిణీలకు శ్రీమంతాలు చేయగా ఎడమ ఇందిరా చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కాగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లల్లోని దాగి ఉన్న భయం తొలగిపోతుంది, అంగన్వాడీ కేంద్రంలో నుంచి చిన్నారులు పాఠశాలకు ప్రమోట్ అవుతున్నారని, ఆయా సెంటర్లలో వారికి వీడ్కోలు కార్యక్రమాలు వినూత్నంగా నిర్వహిస్తూ అందరిని ఆకట్టుకునేలా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహిస్తున్నామని, సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు.పిల్లలను పట్టభద్రులుగా అలంకరించి సర్టిఫికెట్లు అందజేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లలను చూసి మురిసిపోతూ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పిల్లలు ఆట,పాటలు, కథలు, తల్లిదండ్రులను మైమరపించాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుచిత్ర, కిరణ్ కుమార్,అంగన్వాడి ఉపాధ్యాయులు రేణుక, శ్రీలత, మంగ, నిర్మల, ఉమా, లక్ష్మి, లక్ష్మి, శంకరమ్మ లక్ష్మి, యాదలక్ష్మి,మరియు గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, మరియు పిల్లల తల్లులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం

- పల్లా సుందర్ రాంరెడ్డి

**దేవరుప్పల, విశాలభారతి:**

మండలంలోని, అప్పిరెడ్డిపల్లి, బంజారా గ్రామలలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి నిర్వహించి బీఆర్ఎస్ రజతోత్సవ సభను తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వాడవాడలా బీఆర్ఎస్ 25 ఏండ్ల పండుగ వాతావరణం నెలకొల్పాలని, ఏప్రిల్ 27న చలో వరంగల్ కు లక్షలాదిగా తరలివెళదామని, బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేద్దామని ఆయన తెలిపారు. ఈ కార్ర్యమంలో మాజీ సర్పంచ్ కవిత మధు, శేఖర్, ఎల్లయ్య, ప్రదీప్, బద్య, రాములు, దయాకర్, ప్రవీణ్, చిరంజీవి, పాపయ్య, బిఆర్ఎస్ మండల నాయకులు మైదాం జోగేశ్వర్, ఎండి ఖాసీం, కుతాటి నర్సింహులు, బానోతు నవీన్ నాయక్,అప్పిరెడ్డిపల్లి, బంజారా గ్రామ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనారు.



## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**దేవరుప్పల, విశాలభారతి:**

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కాసారపు ధర్మారెడ్డి కంటి సమస్యతో బాధపడుతూ హైద్రాబాద్ లో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సీనియర్ నాయకులు కారుపోతుల వెంకటయ్య, ధర్మపురం గ్రామం నూకల నరసయ్య, ఈదుల సంపత్, అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మరియు మన్ పహాడ్ గ్రామం సీనియర్ నాయకులు జోగు సోమయ్య, చిన్నమడూర్ గ్రామం కోల వెంకటమ్మ, గుండె ఎల్లయ్య, ఆంజనేయులు, వీరిని మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాలను పరామర్శించారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి.వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.




## పోలీసులు బలగాలు ఉపసంహారణ చేయాలి

- మావోయిస్టులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బూటకపు ఎన్కౌంటర్ లు
- ప్రొ. గడ్డం లక్ష్మణ్

**విశాలభారతి,ఓయూ:**

కర్రెగుట్టలో మోహరించిన పోలీసు బలగాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉపసంహరించుకోవాలని పౌర హక్కుల సంఘం నేత ప్రొ. గడ్డం లక్ష్మణ్ డిమాండ్ చేశారు.మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయిన మాట్లాడుతూ మావోయిస్టులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న బూటకపు ఎన్కౌంటర్లను అయన తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ప్రొ. గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ అమిత్ షా ఆపరేషన్ లో భాగంగానే ఊసురు, కర్రెగుట్టలో కేంద్ర బలగాలు చుట్టుముట్టాయని, ఒకవైపు కేంద్ర ప్రభుత్వం 2031 నాటికి మావోయిస్టు రహిత సమాజాన్ని నిర్మిస్తామని, దానికి భిన్నంగా మావోయిస్టులను అక్రమ ఎన్కౌంటర్ చేస్తూ మన హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎర్రగుట్టలో జరుగుతున్న అక్రమ ఎన్కౌంటర్లను నిలిపివేసే విధంగా భారత ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఒక వైపు శాంతి చర్చలు అంటూనే, మరొకవైపు మారణ హోమానికి పాల్పడుతుందని, ఇప్పటికైనా ఇరు వర్గాలు చర్చలు జరిపి దండకారణ్యంలో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మానవ హక్కుల సంఘాలు అక్రమ ఎన్కౌంటర్లను సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణ జరిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు పౌర హక్కుల నేతలు పాల్గొన్నారు.




## ఇంటర్ ఫలితాలలో వాసవి రెసిడెన్షియల్ కళాశాల ప్రభంజనం

- విద్యార్థులు స్టేట్ ర్యాంకులతో విజయదుందుభి
- మట్టిలో దాగిన మాణిక్యాలను వెలికితీసిన వాసవి కళాశాల యాజమాన్యం
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

**ఇబ్రహీంపట్నం,విశాల భారతి:**

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఇబ్రహీంపట్నంలోని వాసవి రెసిడెన్షియల్ కళాశాల ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల చైర్మన్ మాదారం రమేష్ గౌడ్ తెలిపారు. ఎంపీసీ మొదటి సంవత్సరం విభాగంలో జాజుల తేజస్విని 470 కి 467 మార్కులు సాధించి స్టేట్ మూడో ర్యాంక్ సాధించింది. ఇంటర్ ఒకేషనల్ గ్రూపులో వరికుప్పల అనుష 500 మార్కులకు 489 తో స్టేట్ మొదటి ర్యాంకు సాధించినట్లు రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 62 మంది విద్యార్థులు 400 కు పైగా మార్కులు సాధించారని చెప్పారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అద్భుత ఫలితాలకు వచ్చేలా కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి , మేనేజ్మెంట్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శేఖర్ , కళాశాల ప్రిన్సిపాల్ విక్రమ్ , కళాశాల అధ్యాపక బృందం సుధాకర్ , రవి , నిఖిల్ , కృష్ణ , శోభ , సుస్మితా తదితరులు పాల్గొన్నారు..





## మియాపూర్ లో దారుణం

- మద్యం మత్తులో భార్య, అత్త పై కత్తితో దాడి చేసిన అల్లుడు
- మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనప్రియ నగర్ లో ఘటన.

**శేరిలింగంపల్లి,విశాలభారతి:**

మద్యం మత్తులో భార్య, అత్త పై కత్తితో అల్లుడు దాడి చేసిన ఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనప్రియ నగర్ లో చోటు చేసుకున్నది. మహేష్ ,శ్రీదేవి దంపతులు హఫీజ్ పేట్ జనప్రియనగర్ లో నివాసం ఉంటున్నారు.కాగా వీరికి 2022లో ప్రేమ వివాహం జరిగింది. మహేష్ ప్రస్తుతం క్యాబ్ డ్రైవర్ గా విధులు నిర్రిస్తున్నాడు. గత కొంతకాలంగా తరచూ మహేష్ దంపతులు గొడవపడుతున్నారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి కూడా గొడవ పడగా భార్య శ్రీదేవి తోపాటు అత్తపై మహేష్ కత్తితో విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాడు.మహేష్ దాడిలో గాయాల పాలైన ఇద్దరిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం భార్య శ్రీదేవి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నదని. శ్రీదేవి తల్లి మెడపై తీవ్ర గాయాలు కావడంతో ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. కాగా ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపిన వైద్యులు.కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్న మియాపూర్ పోలీసులు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
బుధవారం,
23.04.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## తాటి చెట్టు నుండి జారిపడి గీత కార్మికుడికి గాయాలు



తుంగతుర్తి, విశాలభారతి:

తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో బాలాగని మల్లయ్య గౌడ్ తాడిచెట్టు పైనుంచి జారిపడి తీవ్ర గాయాలైనాయి. రోజువారిగా విధుల్లో భాగంగా సోమవారం ఉదయం తాడిచెట్టు ఎక్కి ప్రమాణస్యాత్తు జారిపడి తీవ్ర గాయాలపాలయినాడు.



## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

- ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఎంపిక పరిశీలన
- పాల్గొన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు

ఇబ్రహీంపట్నం,విశాలభారతి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరుపేదలకు వరంగా మారింది. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. ఏఈ సుభాష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ సభ్యులు మూడేడ్ల వెంకట్ రెడ్డి, నెర్ర శ్రీశైలం, మహమ్మద్ షాహీద్ లు గ్రామంలో పర్యటించి లభిద్దారుల నివాసాలను పరిశీలించారు. పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు ఎంపికకు సంబంధించి కమిటి నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. లబ్ధిదారులకు న్యాయం చేసేలా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యదగిరి, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కార్యదర్శి అవినీతిని అరికట్టండి

- సామాజిక కార్యకర్తల తక్కెళ్ళ నాగార్జున



నేరేడుచర్ల, విశాలభారతి:

స్థానిక వైకుంటపురం గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న గ్రామ కార్యదర్శి అవినీతి అరికట్టి గ్రామ ప్రజలకు అవినీతి నుంచి కాపాడాలని నేరేడుచర్ల ఎంపీ ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ కార్యదర్శి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజల వద్ద నుండి ఇంటి పరిమిషన్ల కోసం డబ్బులను వసూలు చేసి తర్వాత కూడా పనిచేయకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూన్న గ్రామ కార్యదర్శిని వెంటనే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాము.



## రజతోత్సవ సభను జయప్రదం చేయండి

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జా యుగేందర్ రావు

తుంగతుర్తి, విశాలాభారతి:

ఈనెల 27న వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు తుంగతుర్తి మండలం నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అబద్దాలు చెప్పి గొలుపొందడంతో నేడు ప్రజలు కష్టాలు చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి దశ దిశ చూపిన ఘనత కేసిఆర్ అన్నారు. 9 సంవత్సరాలు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాలేశ్వరం ప్రాజెక్టు, ఉచిత కరెంటు, పింఛన్లు ప్రతి గ్రామంలో స్మశాన వేటికలు నిర్మాణం చేపట్టి దేశంలో తెలంగాణ రాష్ట్రం హౌరా అనిపించిన ఘనత కేసిఆర్ కి దక్కిందని కొనియాడారు. రానున్న సంస్థగా ఎన్నికల్లో ప్రతి నాయకుడు కార్యకర్త కష్టపడి పనిచేసే అత్యధిక స్థానంలో గెలుపొందులకు కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 27న వరంగలో నిర్వహించు బహిరంగ సభకు స్వచ్ఛందంగా నాయకులు కార్యకర్తలు పాల్గొని బహిరంగ సభ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య జిల్లా నాయకులు గుండగని రాములు గౌడ్, శ్రీశైలం యాదవ్, దొంగరి శ్రీను, దుర్గయ్య గౌడచర్ల సత్యనారాయణ, గోపగాని శ్రీను,రమేష్ పూర్ణా నాయక్ విద్యుత్ నాయక్ శ్రీకాంత్ సతీష్ తిరుపతి రాజేశ్వర్పార్టీ అధ్యక్షులు గ్రామనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు తక్షణమే మంజూరు చేయాలి

- కరెంటు లేక పూరి గుడిసెల్లో పేదలు
- సీ పీఏం మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు



మణుగూరు, విశాలభారతి:

మండలంలోని సమితి సింగారం కట్టు మల్లారం గ్రామ పంచాయతీలలో ఉడతానేని గుంపు, కేసిఆర్ నగర్, ఇంటింటి సర్వేలో సిపిఎం బృందం మంగళ వారం నాడు పర్యటించింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ కేసీఆర్ నగర్ ప్రజలకు, మంచినీళ్లు కరెంటు కష్టాలతో ఇబ్బందులు పడుతున్నారని, ఆ రెండు గ్రామ పంచాయతీలో కేసీర్ నగర్,ఉడతనేని గుంపులో 180 కుటుంబాలు ఉండగా సాయంత్రం 6 దాటితే చీకటి మయం అని మంచినీరు సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. స్థానిక పంచాయతీ సెక్రెటరీ గాని, ఎంపీడీవో గానీ ఆ గ్రామంలో ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సైడ్ డ్రైనేజీలు ఇతర సమస్యలు ఎన్నో ఉన్నాయని కట్టు మల్లారం కేసీఆర్ కాలనీలో ఉన్నటువంటి పేదలు గుడిసెలలో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలలో ఏ ఒక్కటి కూడా ఆ గ్రామాలకు పూర్తిస్థాయిలో అందట్లేదని సర్వేలో తేలింధని తెలిపారు. ఇప్పటికైనా ఆ గ్రామల ప్రజలపై కరెంటు మంచినీరు ఇందిరమ్మ గృహాలు తక్షణమే మంజూరు చేసి వారికి న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కొడిశాల రాములు , నైనారపు నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

# త్వరలో అమీన్ పూర్‌లో నవోదయ స్కూల్

- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం స్థల పరిశీలన
- అమీన్ పూర్ 993 సర్వే నంబరులో విద్యా సంస్థల ఏర్పాటు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్ చెరు,విశాలభారతి

పటాన్ చెరు నియోజకవర్గంలోని పేద, మధ్య తరగతి విద్యార్థులకు అత్యాధునిక వసతులతో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యంతో నవోదయ విద్యాలయం మరియు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ గోశాల సమీపంలో గల ప్రభుత్వ సర్వే నంబర్ 993 లో విద్యా సంస్థల ఏర్పాటు కోసం స్థానిక అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే నవోదయ విద్యాలయాన్ని అమీన్ పూర్ లో ఏర్పాటు చేసేందుకు కోసం ప్రభుత్వ స్థలాల వివరాలను పంపాలని ఇప్పటికే సంబంధించిన అధికారులు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. దీంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం సైతం స్థల పరిశీలన చేసినట్లు తెలిపారు. నవోదయ విద్యాలయం కోసం 20 ఎకరాలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కోసం 20 ఎకరాలు, మినీ స్టేడియం కోసం 5 ఎకరాలు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపనున్నట్లు తెలిపారు. విద్యాసంస్థలు ఏర్పాటు అయితే.. నియోజకవర్గంలోని పేద మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ విద్య ఉచితంగా అందుబాటులోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మినీ స్టేడియం పనులను సైతం అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, ఆర్ఐ రఘునాథ్ రెడ్డి, గోపాల్, ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన నిరుపేద విద్యార్థి

- జాటోత్ రాజేష్ నాయక్



నూతనకల్, విశాలభారతి:

మండల పరిధిలోని సోమలతండకు చెందిన జాటోత్ రాజేష్ నాయక్ మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 992 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడం పట్ల నాగార్జున ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజేష్ పాఠశాల విద్యను నాగార్జున పాఠశాల పూర్తి చేసి ఉన్నత చదువులకై హైదరాబాదులో చదువుతూ ఎంబిబిఎస్ లో సీటు సాధించడమే ధ్యేయంగా తరిఫీదు పొందాడు. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ తన కొడుకును ఉన్నత చదువులు చదివించిన తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చడమే సఫలమైన విద్యార్థులు విజయం పట్ల పాఠశాల సిబ్బంది గుర్ర యాదగిరి గౌడ్, బిక్కి రామన్న ,మతిన్ సౌమ్య పాఠశాల సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు

## ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన చిత్తలూరు విద్యార్థిని రాగశ్రీ



శాలిగౌరారం, విశాలభారతి:

చిత్తలూరు గ్రామానికి చెందిన మీసాల ఇందిరయాదయ్య దంపతుల కుమార్తె రాగశ్రీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం లో ఎంపీసీ విభాగంలో 986 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ప్రతిభ కనబర్చింది.చిన్నప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాల లో క్రమ శిక్షణ కష్టపడి చదువుతూ హైదరాబాద్ లోని సరూర్ నగర్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ కాలేజీ లో ఇంటర్ లో సీటు సాధించింది. మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో మీసాల రాగశ్రీ వెయ్యి మార్కులకు గాను 986 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా రాగశ్రీ ని పలువురు అభినందించారు. రాగశ్రీ జెఈఈ మెయిన్స్ లో కూడా అర్హత పొందింది.



## బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి

- వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి

అడ్డగూడరు, విశాలభారతి:

ఈనెల 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని అడ్డగూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో యంఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని, ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో ఈనెల 27న వరంగల్లో జరిగే బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం బహిరంగ సభ వాలు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శనాల అంజయ్య, పొన్నాల వెంకటేశ్వర్లు, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, పూలపల్లి జనార్ధన్ రెడ్డి, సత్యం గౌడ్, దేవగిరి, కిరణ్, నరేష్, రమేష్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ భౌతికకాయానికి నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ

- కానిస్టేబుల్ రాంబాబు కుటుంబాన్ని పోలీసు శాఖ అన్ని విధాల ఆదుకుంటుంది
- జిల్లా ఎస్పి నరసింహ

కోదాడ, విశాలభారతి:

సోమవారం రోజు రాత్రి మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలోని ముకుందాపురం వద్ద జాతీయ రహదారి 65పై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ రాంబాబు భౌతికకాయానికి ప్రభుత్వ హాస్పిటల్ నందు పూలమాలవేసి పోలీస్ శాఖ తరపున ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ రాంబాబు మరణించడం చాలా బాధాకరం అన్నారు. దహన సంస్కారాల నిమిత్తం కానిస్టేబుల్ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. రాంబాబు కుటుంబాన్ని పోలీస్ శాఖ అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా, పోలీసు శాఖ ద్వారా రావలసిన అన్ని రకాల ఆర్థిక తోడ్పాట్లను, ప్రభుత్వ సహాయంతో అందించే కారుణ్య నియామక ఉద్యోగం త్వరగా వచ్చేలా కృషి చేస్తాం అని అన్నారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణలో జాగ్రత్తగా ఉండాలని, విధులలో అలసిపోతే కాస్త విశ్రాంతి తీసుకోవాలని, విశ్రాంతి అనంతరం ప్రయాణాలు చేయడం మంచిదని సూచించారు. రాత్రి వేళ సొంత వాహనాలపై ప్రయాణం చేయకపోవడం మంచిది అన్నారు. పోలీసు సిబ్బంది అందరూ సాలరీ బ్యాంక్ అకౌంట్ కు పోలీస్ సాలరీ ప్యాకేజీ తీసుకోవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల సిఐ రామకృష్ణా రెడ్డి, సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, పోలీసు సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్, కోదాడ ట్రాఫిక్ ఎస్సై మల్లేశం, పోలీసు సిబ్బంది, మృతుని బంధువులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి




గరిడేపల్లి, విశాలభారతి:

సూర్యాపేట జిల్లాలోని నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటా చలం తనిఖీ నిర్వహించి వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనితీరుని సమీక్షించారు. గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిరాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలు అందిస్తున్న సేవలు ఇప్పటివరకు సాధించిన ఫలితాలు ఇంకా వెనుకబడి ఉన్నటువంటి సాధించవలసిన ఫలితాలు ఎన్సిడి జాతీయ సాంక్రమిక వ్యాధుల నివారణ అసాంక్రమిక వ్యాధుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం గురించి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీల నమోదు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు సాధారణ ప్రసవాలకు అవగాహన ప్రోత్సాహం వంటి విషయాలపై ఒక్కొక్కరిగా అడిగి తెలుసుకోవడం జరిగింది. ఎండాకాలంలో వ్యక్తిగత శుభ్రత, వడదెబ్బ నివారణ, జ్వరము, వాంతులు, నీళ్ల విరోచనాలు వంటి చిన్నచిన్న రుగ్మతల గురించి ప్రజలకు అవగాహన కలిగించాలని కోరారు. ఈ సంజీవని ఆన్లైన్ సేవలను ఎప్పటికప్పుడు పొందుపరచాలని ఆలస్యం వహిస్తే సహించేది లేదని, ఆన్లైన్ చేసే విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే అధికారులకు తెలియపరచి వెంటనే సమస్య పరిష్కరించుకోవాలని అన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక




## cinema updates



# అనుకున్నదొక్కటి అయ్యిందొక్కటి

కొంత మందికి ఎదురుచూడకుండానే అవకాశం తలుపుతడుతూ ఉంటుంది. అయితే దాన్ని వినియోగించుకోవడంలోనే కొంత మంది తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కోవాల్సి వస్తుంటుంది. ఇప్పుడు ఇదే పరిస్థితిని దర్శకుడు మారుతి ఎదుర్కొంటున్నారు. `పక్కా కమర్షియల్` డిజాస్టర్ తరువాత కొంత విరామం తీసుకున్న మారుతి ఊహించని విధంగా గోల్డెన్ ఆఫర్ కొట్టేశాడు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌ని డైరెక్ట్ చేసే ఛాన్స్ దక్కించుకున్నారు. ప్రభాస్ హీరోగా మారుతి డైరెక్ట్ చేస్తున్న హారర్ కామెడీ `ది రాజా సాబ్`. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ మూవీలో ప్రభాస్ డ్యుయెల్ రోల్ పోషిస్తున్నారు. తాతగా, మనవడిగా రెండు విభిన్నమైన పాత్రల్లో ప్రభాస్ నటిస్తున్న ఈ మూవీ షూటింగ్ 2022లో మొదలైంది. వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ప్రభాస్ బిజీగా ఉండటం వల్ల డేట్స్ కుదిరినప్పడల్లా ఈ మూవీ షూటింగ్ పూర్తి చేస్తూ వస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన షూటింగ్‌లో కొన్ని కీలక ఘట్టాల చిత్రీకరణ మిగిలి ఉందని ఇన్ సైడ్ టాక్. మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ది కుమార్ హీరోయిన్‌లుగా నటిస్తున్న ఈ మూవీలోకి కీలక పాత్రల్లో మురళీశర్మ, బాలీవుడ్ నటులు అనుపమ్ ఖేర్, జరీనా వాహెబ్‌తో పాటు వరలక్ష్మి శరత్‌కుమార్, బ్రహ్మానందం, యోగిబాబు, జిస్సూ సేన్ గుప్తా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. నయనతార ఓ ప్రత్యేక గీతంలో మెరవబోతోంది. ఇప్పనటికే బాలీవుడ్ శాటిలైట్ రైట్స్, డబ్బింగ్ రైట్స్‌ని భారీ మొత్తానికి అమ్మేశారు. అయినా ఇప్పటి వరకు రిలీజ్ విషయంలో ఎలాంటి క్లారిటీ రాలేదు. దీంతో ప్రభాస్ అభిమానులు మేకర్స్‌తో పాటు డైరెక్టర్‌పై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తూ సోషల్ మీడియా వేదికగా కామెంట్‌లు చేస్తున్నారు. వీఎఫ్ ఎక్స్ వర్క్ కారణంగానే `ది రాజా సాబ్` రిలీజ్ ఆలస్యం అవుతూ వస్తోందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ మూవీ టీజర్‌ని మేలో రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించడంతో అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. కానీ ఈ సినిమాకు ఇంత వరకు ప్రభాస్ డబ్బింగ్ చెప్పకపోవడంతో అనుకున్న సమయానికి రిలీజ్ అవుతుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మారుతికి పాన్ ఇండియా స్టార్ అయితే దొరికాడు కానీ రెండేళ్లుగా సినిమా బయటికి రాకపోవడంతో మారుతి అనుకున్నదొకటి అయ్యింది మరొకటని ఇండస్ట్రీ వర్గాలు వాపోతున్నాయి.



# సినిమా బడ్జెట్ @1000 కోట్లు

తెలుగు సినిమా గురించి మాట్లాడుకోవాలంటే బాహుబలికి ముందు బాహుబలి తరువాత అని చెప్పుకోవాల్సిందే. ఎందుకంటే ఈ సిరీస్ తరువాతే తెలుగు సినిమా సత్తా, మార్కెట్ ఏంటనేది యావత్ ప్రపంచానికి తెలిసింది. అంత వరకు ఎంతో మంది స్టార్లు సినిమాలు చేసినా `బాహుబలి` తరువాతే తెలుగు సినిమా బడ్జెట్, మార్కెట్ పరిధి పెరిగాయి అనడంలో ఎలాంటి అనుమానం లేదు. అంతకు ముందు స్టార్ హీరోలతో సినిమాలు చేయాలంటే రూ.20 కోట్ల వరకు ఖర్చు పెట్టేవారు. కానీ `బాహుబలి`కి ఊహించని స్థాయిలో ఖర్చు పెట్టడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. `బాహుబలి ది బిగినింగ్`కి రూ.180 కోట్లు ఖర్చు చేయగా, బాహుబలి పార్ట్ 2కు ఏకంగా రూ.250 కోట్లు ఖర్చు చేశారు. దీంతో ఈ సినిమా దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్‌గా నిలవడం తెలిసిందే. దీని తరువాత టాలీవుడ్ సినిమా మార్కెట్ స్థాయి మారిపోయింది. బడ్జెట్ కూడా భారీ స్థాయికి చేరడం మొదలైంది. అంతకు ముందు 20, 30 కోట్లు మాత్రమే పెట్టడానికి ముందుకొచ్చే నిర్మాతలు `బాహుబలి` తరువాత నుంచి వంద కోట్ల వరకు అయినా బడ్జెట్ కేటాయించడానికి నిర్మాతలు వెనుకాడటం లేదు. మార్కెట్ పరిధి పెరగడం, రిటర్న్స్ కూడా భారీగా ఉండటంతో ఇప్పుడు వంద కోట్లు అంటే ఏ నిర్మాతా భయపడటం లేదు. బాహుబలి తరువాత వచ్చిన `RRR`, పుష్ప, పుష్ప 2 సినిమాలకు వందల కోట్లు బడ్జెట్‌లు కేటాయించడం, భారీ లాభాలు రావడంతో ఇప్పుడు ప్రతి ప్రొడ్యూసర్ వంద కోట్లంటే లైట్ తీసుకుంటున్నారు. ఇప్పుడు RRR, పుష్ప 2 తరువాత తెలుగు సినిమా బడ్జెట్ తారా స్థాయికి చేరింది. దీనికి ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, నిర్మాణానికి రెడీ అవుతున్న క్రేజీ ప్రాజెక్ట్‌లే ఉదాహరణగా చెప్పొచ్చు. మహేష్ - రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్ పాన్ వరల్డ్ మూవీ కోసం మేకర్స్ ఏకంగా రూ.1000 కోట్లు కేటాయిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇక ఇదే తరహాలో స్టార్ హీరో ప్రభాస్‌తో హను రాఘవపూడి రూపొందిస్తున్న రొమాంటిక్ వార్ డ్రామా `ఫౌజీ`కి రూ.600 కోట్లు బడ్జెట్ కేటాయిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇక `పుష్ప 2` సంచలన విజయం తరువాత బన్నీ తమిళ డైరెక్టర్ అట్లీతో కలిసి భారీ మూవీకి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. హాలీవుడ్ రేంజ్ గ్రాఫిక్స్‌తో సరికొత్త నేపథ్యంలో సూపర్ హీరో కథగా రూపొందనున్న ఈ మూవీ కోసం సన్ పిక్చర్స్ వారు రూ.600 కోట్ల బడ్జెట్ కేటాయించడానికి రెడీ అవుతున్నారని ప్రచారం మొదలవడంతో ఇప్పుడు తెలుగు సినిమా బడ్జెట్ హాట్ టాపిక్‌గా మారింది.

# అవార్డుల కంటే అదే ముఖ్యం

సాయి పల్లవి నటన గురించి, ఆమె టాలెంట్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోనక్కర్లేదు. సాయి పల్లవి హీరోయిన్ గా ఇప్పటికే ఎన్నో సినిమాలు చేసింది. వాటిలో కొన్ని సినిమాలు హిట్లు గా నిలవగా, మరికొన్ని ఫ్లాపులుగా నిలిచాయి. అయితే పల్లవి నటించిన సినిమాలు ఫ్లాపు అయ్యాయేమో కానీ నటిగా పల్లవి మాత్రం ఎప్పుడూ ఫ్లాపైంది లేదనేది అందరికీ తెలిసిన విషయమే. సాయి పల్లవి ఒక సినిమా చేసిందంటే ఆ సినిమాలోని పాత్రలో ఆమె లీనమైపోతుంది. సినిమా చూస్తున్నంత సేపు తెరపై సాయి పల్లవి కనిపించదు. ఆమె పోషిస్తున్న పాత్ర మాత్రమే కనిపిస్తుంది. అంతలా పల్లవి ఆ క్యారెక్టర్ ను ఓన్ చేసుకుంటుంది. ఆమె నటనకు ఫిదా అవని ప్రేక్షకులు ఉండరంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. అందుకే సాయి పల్లవికి అవార్డులు కూడా క్యూ కడుతూ ఉంటాయి. అయితే మొన్నామధ్య ఓ ఇంటర్వ్యూలో సాయి పల్లవి అవార్డుల గురించి మాట్లాడుతూ, తనకు నేషనల్ అవార్డు గెలుచుకోవాలనే కోరిక ఉందని, దానికొక పర్సనల్ రీజన్ కూడా ఉందని చెప్పిన సంగతి తెలిసిందే. తాను నేషనల్ అవార్డు గెలుచుకోవాలని కోరుకోవడం వెనుక కారణం తన అమ్మమ్మ తనకు ఇచ్చిన చీరేనని, తాను 21 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు తన అమ్మమ్మ తనకు ఓ చీర ఇచ్చి దాన్ని పెళ్లికి కట్టుకోమని చెప్పిందని, కానీ తాను దాన్ని నేషనల్ అవార్డు అందుకున్నప్పుడు కట్టుకోవాలని భావిస్తున్నట్టు తెలిపింది. తన సహజమైన నటన, స్టార్‌డమ్‌తో తెలుగు, తమిళ ప్రేక్షకుల్ని అలరించి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న సాయి పల్లవి ఆన్ స్క్రీన్ లోనే కాదు, ఆఫ్ స్క్రీన్ లో కూడా ఎంతో సింపుల్ గా కనిపిస్తుంది. ఎలాంటి మేకప్ లేకుండా సినిమాల్లో స్కిన్ షో చేయకుండా మిగిలిన హీరోయిన్లకు భిన్నంగా ఉండే సాయి పల్లవి తీరు అందరినీ ఎంతగానో మెప్పిస్తుంది. అందుకే ఆమెను తన అభిమానులు లేడీ పవర్ స్టార్ అని పిలుచుకుంటూ ఉంటారు. రీసెంట్ గా నాగచైతన్యతో కలిసి తండేల్ సినిమా చేసిన సాయి పల్లవి ఆ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం రామాయణం సినిమాతో పల్లవి బాలీవుడ్ లోకి కూడా అడుగుపెట్టబోతుంది. సాయి పల్లవి ఎప్పుడూ తన ఫోకస్ మొత్తాన్ని సినిమాలోని తన పాత్రపైన, అందులోని ఎమోషన్స్ పైనే పెడుతుందనే విషయాన్ని రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో ఆమే స్వయంగా తెలిపింది. ఒక పాత్రను సెలెక్ట్ చేసుకునేటప్పుడు, ఆ కథలో డెప్త్ ఉందా? స్ట్రాంగ్ ఎమోషన్స్ ఉన్నాయా అని తనను తాను ప్రశ్నించుకుంటానని, నిజాయితీ ఉన్న కథలను చెప్పడమే తన లక్ష్యమని, తాను చేసే క్యారెక్టర్లకు ఆడియన్స్ కనెక్ట్ అవడమే తన అసలైన సక్సెస్ అని, అవార్డుల కంటే ఆడియన్స్ ప్రేమను గెలుచుకోవడానికే తాను ప్రాధాన్యతనిస్తానని సాయి పల్లవి చెప్పుకొచ్చింది.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.